Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

# ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై చర్చ



యదార్థవాది, న్యూఢిల్లీ, 6 నవంబరు : ఇరాన్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం రైసీతో ప్రధాని మోదీ సోమవారం ఫోన్‌లో మాట్లాడారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం, పశ్చిమాసియాలో నెల కొన్న పరిస్థితుల గురించి వీరిద్దరూ చర్చించారు. గాజాపై ఇజ్రాయెల్ దాడుల్లో సుమారు పది వేల మందికిపైగా పాలస్తీన్లు మరణించడంపై ఇరువురు నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. గాజాలో మానవతా సహాయం, శాంతి, భద్రతల పునరుద్ధరణ గురించి ప్రధానంగా ప్రస్తావించారు. కాగా, ఇరాన్ అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం రైసీతో ఫోన్‌లో సంభాషించిన విషయాన్ని ప్రధాని మోదీ ఎక్స్‌లో ధృవీకరించారు. పశ్చిమ ఆసియా ప్రాంతంలో ఉగ్రవాద సంఘటనలు, హింస, పౌరుల ప్రాణనష్టంపై ఆందోళన

మిగతా 3లో

# లక్కీ నెంబర్..6





- కేసీఆర్ లక్కీ నంబర్ అయిన 6న నామినేషన్ వేసిన రేవంత్‌రెడ్డి
- రేవంత్ లక్కీ నంబర్ 9..
- ఆ తేదీన నామినేషన్ వేయనున్న కేసీఆర్

యదార్థవాది, హైదరాబాద్, 6 నవంబర్ : 'కుడి ఎడమైతే పొరపాటు లెదొయ్..' అంటున్నారు అసెంబ్లీ ఎన్నికల్లో మన నేతలు. ఏ పని చేసినా లక్కీ నంబర్ చూసుకునే అలవాటున్నవారు కాస్తా.. ఇప్పుడు ముహూర్తబలమే ముఖ్యమంటున్నారు! అది కూడా ఎంతలా అంటే.. ఒకరి లక్కీ నంబర్ మరొకరికి వర్తిస్తున్నా పట్టించుకోనంతగా!! ఔను.. ఈసారి నేతలు అసెంబ్లీ ఎన్నికల్లో అదృష్ట సంఖ్యలకు బదులు ముహూర్తాలనే అధికంగా విశ్వసిస్తున్నారు. అభ్యర్థుల ప్రకటన మొదలుకుని మేనిఫెస్టో రూపకల్పన, విడుదల, బీ ఫారాలు అందించేవరకూ ప్రతీ అంశంలోనూ ముహూర్తాలు, శుభ ఘడియల్నే పాటిస్తున్నారు. లక్కీ నంబర్లను పక్కనపెట్టి.. బలమైన తిథులు, ముహూర్తాలను వారి జన్మనక్షత్రాల ఆధారంగా పండితుల వద్ద చూపించుకుని ఎన్నికల రంగంలోకి దిగుతున్నారు. సాధారణంగా సీఎం కేసీఆర్ ఏ పని తలపెట్టినా, ఏ కార్యక్రమమైనా తన అదృష్ట సంఖ్య 6 కలిసివచ్చేలా చేస్తుంటారన్న విషయం తెలిసిందే. కానీ, ఈసారి ఆయన నామినేషన్ వేసే విషయంలో మాత్రం దీనిని పక్కన పెట్టారు. ఈ నెల 9వ తేదీన ఉదయం గజ్వేల్‌లో, మధ్యాహ్నం కామారెడ్డిలో కేసీఆర్ నామినేషన్ వేయనున్నారు. అయితే '9' టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ లక్కీ నంబర్ కావడం గమనార్హం. అంతేకాదు.. కేసీఆర్ లక్కీ నంబర్ అయిన 6వ తేదీన రేవంత్‌రెడ్డి కొడంగల్‌లో నామినేషన్ వేశారు. దీంతో ఒకరి లక్కీ నంబర్‌ను మరొకరు ఉపయోగించుకుంటున్నట్లు అవుతోందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

**అన్నిసార్లూ 6నే విశ్వసించిన కేసీఆర్..**

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన నాటినుంచి కేసీఆర్ అన్ని పనులనూ తన అదృష్ట సంఖ్య '6' అనుసరిస్తూ వచ్చారు. నూతనంగా నిర్మించిన సచివాలయంలోనూ ఆయన తన కార్యాలయాన్ని

మిగతా 3లో

# ముచ్చటగా 3సారి




- గతంలో ఏ సీఎంకూ హ్యాట్రిక్ ఇవ్వని దక్షిణాది
- తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో దిగ్గజనేతలకూ సాధ్యం కాని ఫీట్
- సీఎం కేసీఆర్ రెండు అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయడం ఇదే తొలిసారి
- గతంలో రెండు చోట్ల పోటీ చేసిన ఎన్టీఆర్, చిరంజీవి, పవన్‌కల్యాణ్
- ఒకచోట ఓడి ఒకచోట గెలిచిన ఎన్టీఆర్, చిరు.. 2 చోట్లా ఓడిన పవన్
- కేసీఆర్ ఈసారి రెండుచోట్లా గెలిచి.. అధికారంలోకి వస్తే కొత్త రికార్డ్

యదార్థవాది, హైదరాబాద్, 6 నవంబర్ : దక్షిణాదిన మూడుసార్లు ముఖ్యమంత్రి పదవి (వేర్వేరే కాలాల్లో) చేపట్టినవారు ఉన్నారుగానీ.. వరుసగా మూడుసార్లు గెలిచి, ఆ పదవి చేపట్టి హ్యాట్రిక్ సాధించినవారు లేరు! తొమ్మిదేళ్ల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి అయిన కేసీఆర్ ఆ రికార్డును బ్రేక్ చేస్తే మాత్రం సరికొత్త చరిత్ర సృష్టించినట్టే. దేశంలో.. ఎలాంటి గ్యాప్ లేకుండా, వరుసగా కొన్నేళ్లపాటు ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారు చాలా మందే ఉన్నారు. సిక్కిం మాజీ ముఖ్యమంత్రి పవన్ కుమార్ చామ్లింగ్.. 24 ఏళ్లకు పైగా సీఎం పదవిలో ఉన్నారు. అలాగే.. ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ 23 ఏళ్లుగా ఆ పదవిలోనే ఉన్నారు. పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, కమ్యూనిస్టు దిగ్గజనేత జ్యోతిబసు 23 ఏళ్ల పాటు సీఎంగా కొనసాగారు. దక్షిణాది

మిగతా 3లో

# అందరికి అండగా ఉంటా

- మీరిచ్చే తీర్పు కోసం రాష్ట్రమంతా ఎదురుచూస్తోంది
- ప్రతి ఒక్కరు ఛత్రపతిలా, ఝాన్సీలక్ష్మిలా బయటకు రండి
- అత్యధిక మెజారిటీతో గెలిపించండి...



యదార్థవాది, కరీంనగర్, 6 నవంబర్ : కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగే ఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సోమవారం రోజున నామినేషన్ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీలో ప్రసంగిస్తూ నేను ధర్మరక్షణ కోసం చివరి శ్వాస దాకా పోరాడుతూనే ఉంటానని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. ప్రతి ఇంటికి రక్షకుడిగా ఉంటానన్నారు. ప్రతి ఒక్కరూ ఛత్రపతి శివాజీలా, ఝాన్సీ లక్ష్మిబాయిలా బయటకు వచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కరీంనగర్ లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద నుండి నిర్వహించిన బైక్ ర్యాలీలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్. పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు

మిగతా 4లో

# కేసీఆర్ సభకు స్పందన కరువు

- మేడలో బిఆర్ఎస్ కండువాలుకప్పుకొని మరీ పార్టీ పైనే విమర్శలా
- సక్సెస్ కానీ గూడెం సభ పై పార్టీలో అంతర్మధనం



యదార్థవాది, కొత్తగూడెం టౌన్ - 6, నవంబర్ : కొత్తగూడెంలో ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి నిర్వ హించిన ప్రజా ఆశీర్వాద ఎన్నికల బహిరంగ సభ సక్సెస్ కాకపోవడంతో పార్టీ నేతలు అంతర్మదనంలో పడ్డారు. భారీ ఎత్తున ఏర్పాట్లు చేసి, చాలా వ్యయం చేసినా జనాలను తరలిం చడంలో కొత్తగూడెం అభ్యర్థి తోపాటు, ఇక్కడి లీడర్లు విఫలమయ్యారని టాక్ నడుస్తుంది. పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో ఆదివారం జరిగిన కేసీఆర్ సభ సక్సెస్ కాకపోవడంతో బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు గెలుపు పై సర్వత్రా సందేహాలు

మిగతా 5లో

# సజ్జలా..! నీ సంగతి చూస్కో

మా గురించి మీకెందుకు?

వైఎస్సార్టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల



యదార్థవాది, హైదరాబాద్, 6 నవంబర్ : "నేను తెలంగాణ రాజకీయాల్లో అడుగుపెట్టిన రోజే.. మా పార్టీతో ఎలాంటి సంబంధం లేదని ఏపీ ప్రభుత్వ సలహాదారు

మిగతా 2లో

# గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు

గాజాను రెండు గా విభజించి చుట్టుముట్టిన ఇజ్రాయెల్



ఇజ్రాయెల్, నవంబర్ 6: గత నెల ఇజ్రాయెల్‌పై ఉగ్రవాద సంస్థ హమాస్ మెరుపు దాడులకు దిగిన విషయం తెలిసిందే. ఇక ఇజ్రాయెల్ సైతం హమాస్‌పై యుద్ధం ప్రకటించి.. గాజా స్ట్రిప్‌పై భీకర దాడులకు

మిగతా 6లో



**యదార్థవాది, పెద్దపల్లి, 06 నవంబర్:** పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణా రావు నివాసంలో కాసులపల్లి బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సాయిల్ల తిరుపతి, ఇరుమల్ల కుమార్ (బీసీ సంఘం), అధ్యక్షులు కదారి తిరుపతి, అదేపు రవి, పెద్ది బీరయ్య, గుగిల్ల తిరుపతి,కచ్చు వేణు, దండి శేఖర్,కూర గోపాల్ రెడ్డి, సోమవారం నాడు మాజీ ఎమ్మెల్యే బీరుదు రాజమల్లు రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికి ఈ నెల 30 న జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## లక్కీ నెంబర్..6

(మొదటి పేజీ తరువాయి భాగం)

'ఆరో' అంతస్తులోనే ఏర్పాటుచేసుకున్నారు. కానీ ఈసారి ఎన్నికల విషయంలో మాత్రం లక్కీ నంబర్‌ను కాకుండా ముహూర్తబలం ప్రకారమే సాగుతున్నారు. ఎన్నికల సైరన్ మోగడానికి చాలా రోజుల ముందే శుభ ఘడియలు ఉన్నాయన్న కారణంతో అగస్టు 21నే బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాను కేసీఆర్ ప్రకటించారు. ఆ రోజు శ్రావణమాసం, పంచమితో కూడిన సోమవారం రావడంతో.. దానిని విశేషమైన రోజుగా పండితులు పేర్కొన్నారు. దాంతోపాటు శుక్ల దశమి, పౌర్ణమి, కృష్ణపక్షంలో విదియ, తదియ ఉండడంతో ఆ సమయంలో అభ్యర్థుల ప్రకటనతో పాటు, రాజకీయ ఎత్తుగడలకు అనువైన రోజుగా పంచాంగకర్తలు విశ్లేషించారు. ఆ కారణంగానే కేసీఆర్ ఆగస్టు 21, మధ్యాహ్నాం సమయంలో 115 మంది అభ్యర్థులను ప్రకటించారు. అంతే కాకుండా.. 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లాలని భావించిన కేసీఆర్.. సెప్టెంబరు 6 మధ్యాహ్నాం గురు-పుష్యయోగంలో అసెంబ్లీని రద్దు చేశారు. ఇలా ఆయన ప్రతి విషయంలోనూ లక్కీ నంబర్, శుభ ఘడియలను విశ్వసిస్తూ వస్తున్నారు. కానీ, ఈసారి మాత్రం లక్కీ నంబర్ విషయంలో ఆయన కొంత పట్టు సడలించినట్టు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సీఎం కేసీఆర్ ఈసారి తన లక్కీ నంబర్ ఆరు వచ్చేలా కాకుండా నక్షత్రం, శుభ ఘడియల్లో నామినేషన్ వేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అందుకోసం ఇప్పటికే కోనాయిపల్లిలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసి.. స్వామి సన్నిధిలోనే నామినేషన్ పత్రాలపై సంతకం చేశారు.

## ముచ్చటగా 3సారి

(మొదటి పేజీ తరువాయి భాగం)

రాష్ట్రాల్లో మాత్రం ఈ ఫీట్ ఇంతవరకూ ఎవరికీ సాధ్యం కాలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో.. ఎన్టీఆర్, చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డి.. వరుసగా రెండుసార్లు సీఎం పదవిలో ఉన్నారు. తెలంగాణ ఏర్పాటయ్యాక జరిగిన రెండు ఎన్నికల్లోనూ గెలిచి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. తమిళనాడు విషయానికి వస్తే.. కరుణానిధి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సుమారు 19 ఏళ్లు పనిచేసినా వరుసగా మూడుసార్లు ఎన్నిక కాలేదు. అదే రాష్ట్రానికి 14 ఏళ్లకు పైగా ముఖ్యమంత్రిగా పనిచేసిన జయలలిత కూడా వరుసగా మూడుసార్లు ఎన్నిక కాలేదు. ఎంజీఆర్ సైతం రెండుసార్లే సీఎం అయ్యారు. కన్నడనాట దేవరాజ్ అర్స్ మూడుసార్లు సీఎం అయ్యారుగానీ.. వేర్వేరు సందర్భాల్లో. ఆ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఎస్.నిజలింగప్ప రెండుసార్లు.. 1956, 1962 సంవత్సరాల్లో సీఎం అయ్యారు. యడియూరప్ప నాలుగుసార్లు సీఎం అయ్యారుగానీ.. వరుసగా కాదు. కర్ణాటక ప్రస్తుత సీఎం సిద్దరామయ్య కూడా రెండుసార్లే ముఖ్యమంత్రి అయ్యారు. కేరళలో కరుణాకరన్ నాలుగుసార్లు సీఎం అయినా.. వరుసలో కాలేదు. ఏకే ఆంటోనీ 1977, 1995, 2001లో మూడుసార్లు సీఎం అయ్యారు. ఈ నేపథ్యంలో.. ప్రస్తుత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో గనక బీఆర్ఎస్ గెలిస్తే.. కేసీఆర్ దక్షిణాదిన హ్యాట్రిక్ సీఎంగా కొత్త చరిత్ర సృష్టించినవారవుతారు. ఈ క్రమంలోనే.. కేసీఆర్‌కు హ్యాట్రిక్ అవకాశాన్ని ఇవ్వాలంటూ బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాయి.

### రెండుచోట్ల పోటీ..

గత రెండు ఎన్నికలకు భిన్నంగా.. కేసీఆర్ ఈసారి రెండు అసెంబ్లీ స్థానాలకు పోటీ చేయడం ఆసక్తికరంగా మారింది. గతంలో ఇలా రెండు అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేసిన పార్టీ అధినేతలు.. ఎన్టీఆర్, చిరంజీవి. ఎన్టీ రామారావు 1983 (ఉమ్మడి రాష్ట్రం)లో గుడివాడ, తిరుపతి అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేసి.. రెండుచోట్లా గెలుపొందారు. 1989లో ఆయన హిందూపురం, కల్వకుర్తి స్థానాల నుంచి పోటీ చేసినా.. హిందూపురంలో గెలిచి, కల్వకుర్తిలో ఓడిపోయారు. ఆయనపై కల్వకుర్తిలో చిత్తరంజన్‌దాస్ గెలిచారు. అలాగే.. 2009లో తిరుపతి, పాలకొల్లు సీట్ల నుంచి పోటీ చేసిన ప్రజారాజ్యం అధినేత చిరంజీవి తిరుపతిలో గెలిచి, పాలకొల్లులో ఓడిపోయారు. విభజిత ఆంధ్రప్రదేశ్‌లో జనసేనాని పవన్ కల్యాణ్ 2019లో గాజువాక, భీమవరం నుంచి పోటీ చేసి, రెండు చోట్లా పరాజయం పాలయ్యారు. మరి ఈ ఎన్నికల్లో గజ్వేల్, కామారెడ్డి స్థానాల నుంచి పోటీ చేస్తున్న కేసీఆర్‌పై.. ఈటల, రేవంత్ తమ తమ సొంత నియోజకవర్గాలతోపాటు ఆయన పోటీ చేస్తున్న రెండు చోట్లా ఒక్కొక్కరు బరిలోకి దిగడం విశేషం.

### గతంలో రెండుసార్లు..

కేసీఆర్‌కు గతంలో రెండు స్థానాల్లో పోటీ చేసి గెలిచిన చరిత్ర ఉంది. 2004లో ఆయన సిద్దిపేట అసెంబ్లీ, కరీంనగర్ లోక్‌సభ స్థానాలకు పోటీ చేసి, గెలుపొందారు. అలాగే.. 2014లో గజ్వేల్ అసెంబ్లీ స్థానానికి, మెదక్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేసి కూడా విజయం సాధించారు. అయితే.. ఆ రెండు సందర్భాలూ ప్రత్యేకమైనవి. 2004 ఎన్నికలు తెలంగాణ ఉద్యమం ఉధృతంగా ఉన్నప్పుడు జరిగినవి కాగా.. 2014 ఎన్నికలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే జరిగినవి. అంతేకాక.. రెండుసార్లూ ఆయన ఒక అసెంబ్లీ స్థానానికి, ఒక పార్లమెంటు స్థానానికి పోటీచేశారు. ఒకేసారి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేయడం మాత్రం ఇదే మొదటిసారి. 1983లో తప్ప ఇంతవరకూ ఓటమి ఎరుగని కేసీఆర్ ఈ 2 స్థానాల్లో ఎక్కడ ఓడినా అది సంచలనమే. రెండుచోట్లా గెలవడంతోపాటు.. అధికారంలోకి కూడా వస్తే.. అది చరిత్రే!!

ప్రచారంలో భాగంగాఈ రోజు భువనగిరి మండలం బస్వాపూర్ గ్రామంలో భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలతో ర్యాలీ గా వెళ్లి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు.ఈ సందర్భంగా గూడూరు నారాయణ రెడ్డి మాట్లాడుతూ, పైళ్ళ శేఖర్ రెడ్డి అసమర్థత వల్ల భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందడంలో కుంటుపడిందని, హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఉండి ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరి నియోజకవర్గం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతుందని, ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగ యువత పెరిగిందని, రెండు పర్యాయాలు ఎమ్మెల్యే అయినప్పటికీ శేఖర్ రెడ్డి భువనగిరికి ప్రభుత్వ డిగ్రీ కళాశాలనీ తేలేకపోవడం అసమర్థ పాలన కు నిదర్శనమని,పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందాల్సిన భువనగిరిలో ఐటీ మరియు ఇతర పరిశ్రమలు రాకపోవడానికి పదేళ్లుగా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి ప్రజా సమస్యలపై మౌనం వహించడమేనని, ఇసుక , గుట్టలను కబ్జా చేసి స్వలాభం చుసాడే తప్పా ప్రజా సమస్యలను పట్టించుకోలేదని,శేఖర్ రెడ్డి కి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని అన్నారు. బస్వా పూర్ గ్రామ ప్రజలు తమ ఓటు ద్వారా ఎమ్మెల్యేగా ఒక అవకాశం ఇస్తే నిరుద్యోగులకు ఉపాధి కలిగేలా ఇక్కడికి ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తానని తద్వారా అక్కడ ఇంకా ఇతర సేవలకు 60 వేల మందికి పరోక్షంగా ఉపాధి దొరుకుతుందని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఎన్నికైన నెల లోపల గ్రామానికి బస్సు సౌకర్యాన్ని



ఏర్పాటు చేయిస్తానని, భువనగిరి కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను స్వంత నిధులతో నాణ్యత ప్రమాణాలతో ఏర్పాటు చేయిస్తానని, ట్రిబుల్ ఆర్ లో సన్న చిన్నకారు రైతులకు అన్యాయం జరిగిందని వారికి న్యాయం జరిగేలా చూస్తానని, బీ ఎన్ తిమ్మాపూర్ గ్రామస్థులకు అండగా ఉండి వారికి న్యాయం జరిగేలా చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో బిజెపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాటురి అనిల్, కదారి వెంకటేష్, ఉడుత చంటి బాబు, దూసరి మహేష్, దుర్గపతి శ్రీను, శ్రీకాంత్, మచ్చ విష్ణు,మచ్చ శివకుమార్,పులి స్వామి, ఉడుత గణేష్,పులి ప్రదీప్, పులి సాయి బాబు, దుసరి గణేష్, ఇండ్ల మహేష్, రాసాల శివలింగయ్య, రాసాల వీరకుమార్, మాటురి సాయి, ఉడుత భార్గవ్, అరుముళ్ళ ఆంజనేయులు, నరాల మల్లేష్, కావడి నూతన్, రాసాలా శ్రీకాంత్, మచ్చ రమేష్, రాసాల రామ్, రాసాల నవీన్, తుమ్మల భాను, రాసాల శ్రీకాంత్, మచ్చ వెంకటయ్య, మాటూరి అరుణ్ కుమార్, ఉడుత బాలస్వామి, ఉడుత కిరణ్, దుసరి కిరణ్, దూసరీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో నేనే సీఎం అవుతా

**కే ఏ పాల్**

**12 మందికి బీ ఫారము అందజేత**



**యదార్థవాది, హైదరాబాద్, 06 నవంబర్:** ప్రజా శాంతి పార్టీ అధినేత కె. ఎ.పాల్ ఆధ్వర్యంలో 12 మంది అభ్యరులకు సోమవారం నాడు బీ ఫారం ఇచ్చారు. పాల్ మాట్లాడుతూ కెసిఆర్, కేటీర్ నామీద దాడుల చేసారు. అనిల్ తో కొట్టించారు. నా పార్టీ లో చేరినవారికి నరకం చూపించారు. గద్దర్ అన్న ను కూడా చిత్రహింశాలు చేసారు. రేవంత్ రెడ్డి కూడా గద్దర్ అన్న మీద వత్తిడి తెచ్చారు పార్టీ లో రావాలని. కామారెడ్డి లో నేను పోటీ చేస్తా అని అనౌన్స్ చేయండంతో రైతులను చిత్రహింసలు చేసారు. కెసిఆర్, కాంగ్రెస్, మీద తెగించిన వారు మా పార్టీ లో చేరుతున్నారు. ఒక్క ఒక్క నియోజకవర్గం లో 100 నుండి 1000 కోట్లు ఖర్చు చేస్తున్నారు కెసిఆర్. రేవంత్ రెడ్డి కి షర్మిల రెడ్డి మాద్దతు ఇస్తారు అని నేను ముందె చెప్పా. అమెరికా నుండి వందల కొద్దిగా కాల్ వస్తున్నాయ కాంగ్రెస్ పార్టీ కి రేవంత్ రెడ్డి కి మద్దతు ఇవ్వండి అని. లక్షల కోట్లు ఇస్తామని అంటున్నారు కొన్ని రాజకీయ పార్టిలని అన్నారు.

సెంట్రల్ లో ఉన్నముగ్గురు పెద్దమనుషులు వస్తున్నారు నా తో మాట్లాడి ఒప్పించాలని.. నా అకౌంట్లు ఓపెన్ చేస్తే 50లక్షల కోట్లు డొనేట్ చేస్తా. ప్రపంచం లోనే చందా తీసుకొని ఏకైక వ్యక్తిని నేను. 5 లక్షల కోట్లు పంచాను ప్రజల అభివృద్ధి కోసం. 40 లక్షల వితంతులకు ఆదుకున్నా ఘనత నాది. కులగజ్జి ఉండవద్దు అని, దళిత అమ్మాయిని పెండ్లి చేసుకున్నా. షర్మిల కు ఓటు బ్యాంక్ ఉందా, కోదండ రామ్ పార్టీకి ఓటర్స్ ఉన్నారా అని ప్రశ్నించారు. భారత్ శ్రీలంక కావద్దు అనే ఉదేశ్యం తో నేను రాజకీయాల్లోకి వచ్చ. కమ్మ రాజ్యంలో కడప రెడ్డి మూవీని ఆపింది నేను. ఒకప్పుడు నన్ను దేవుడు అన్నారు ఇప్పుడు దయ్యం అంటున్నారు. రేవంత్ రెడ్డి కి మద్దతు ఇవ్వను. నన్ను గెల్పిస్తాయి ఉచిత విద్య, లక్షల కోట్లు తెచ్చి ఉద్యోగాలు కల్పిస్తా. మోడీ గవర్నమెంట్ ని అదుకున్నది నేను కాదా. కోదండరాం లాంటి వ్యక్తి కాంగ్రెస్ పార్టీ కి సపోర్ట్ చేస్తే దేశం ఏం కావాలి. రాహుల్ గాంధీ నా తో రెగ్యులర్ గా మాట్లాడుతున్నారు. నాకు 30 సీట్లు వచ్చిన అధికారం నాదే, తెలంగాణ లో నేనే సీఎం అవుతా. నా అధికారంలో రాష్ట్రం ని అభివృద్ధి లో నడుపిస్తా. విశాఖపట్నం యం.పి గా పోటీ చేస్తానని కే. ఎ. పాల్ అన్నారు.

# నేటి ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయండి



- ఓటమి భయంతో దిగజారుతున్న కాంగ్రెస్
- నాలుగోసారి పోటీలో నిలువడం మంథనిలో ఒక చరిత్రే
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

**యదార్థవాది, మంథని, 06 నవంబర్:** మంథనిలో మంగళవారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్నరని, ఈ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు ప్రజలు, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు.

సోమవారం మంథనిలో మంగళవారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్‌తో కలిసి పుట్ట మధు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథనిలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవుతున్నట్లు ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఉపన్యాసంతో ప్రజలంతా అప్రమత్తమై ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంథని నియోజకవర్గంలో అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ, ఎమ్మెల్యే అభ్యర్థి కుటుంబం ఈ ప్రాంతానికి ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రజల్లో చైతన్యం రావడంతో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటమి భయం పట్టుకుందని, చివరి ప్రయత్నంగా నాయకులను కొనుగోళ్లు చేసి దిగజారిపోయారని ఆయన ఎద్దేవా చేశారు. తమకు ఏ కష్టం వచ్చినా సాయం చేసే వ్యక్తికే మద్దతు ఇస్తామంటూ ఒక నిర్ణయానికి వచ్చారని ఆయన అన్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అబివృద్ధిపై ప్రజల్లో ఎంతో విశ్వాసం ఉందని, సీఎం కేసీఆర్ చెప్పినవి, చెప్పని అనేక పథకాలు అమలుచేశారన్నారు. రాష్ట్రంలో, మంథనిలో బీఆర్ఎస పార్టీ గెలుపును ఎవరూ ఆపలేరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈసారి మంథనిలో ఓటింగ్ శాతం పెరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు. అంతేకాకుండా నియోజకవర్గంలో నాలుగోసారి ఎమ్మెల్యేగా తాను పోటీలో నిలువడం మంథనిలో ఒక చరిత్ర అని, ఇప్పటి వరకు ఏ నాయకుడు రెండుసార్ల కంటే ఎక్కువ పోటీ చేయలేదన్నారు. తన చరిత్రను గుర్తించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి ఆశీర్వదించాలన్నారు.అలాగే ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుంచి ప్రతి కుటుంబం కదిలివచ్చి విజయవంతంచేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై చర్చ

(మొదటి పేజీ తరువాయి భాగం)

వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఇజ్రాయెల్-పాలస్తీనా సమస్యపై భారతదేశం అనుసరిస్తున్న దీర్ఘకాల, స్థిరమైన వైఖరిని పునరుద్ఘాటించినట్లు చెప్పారు. ఆ ప్రాంతంలో శాంతి, భద్రత, సుస్థిరతను దృష్టిలో ఉంచుకుని సంప్రదింపులకు ఇరు దేశాలు అంగీకరించాయని అన్నారు. ద్వైపాక్షిక సహకార పురోగతిని కూడా సమీక్షించినట్లు వివరించారు. ప్రాంతీయ కనెక్టివిటీని మెరుగుపరచడానికి ఇరాన్‌లోని చబహార్ పోర్టుపై దృష్టిసారించడంతోపాటు దానికి ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు.

మరోవైపు ఇజ్రాయెల్, హమాస్ యుద్ధం ఆరంభమైన అక్టోబర్ 7 తర్వాత పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ దృష్టిసారించారు.

ఇప్పటి వరకు ఇజ్రాయెల్, జోర్డాన్, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ), యూకే నేతలతోపాటు తాజాగా ఇరాన్ అధ్యక్షుడితో ఆయన మాట్లాడారు.



**యదార్థవాది, హనుమకొండ, 6 నవంబర్:** హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమకారుడు మాల కుమ్మరి పరుశరాములు సహకారంతో మాల కుమ్మరి శిరీష, సింధూజ నిర్మాణ సారథ్యంలో రవితేజ రచించిన పాటను ఇనుగుర్తి మధు పాడారు. ఈ పాటకు హనుమకొండ బిక్షపతి సంగీతం అందించారు. ఈ పాటకు సంబంధించిన సిడిని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం పాటను లాంచ్ చేశారు. పాట విన్న ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాట చాలా బాగుందని, నా మీద ప్రేమతో పాట చేసిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రానున్న కాలంలో కూడా మంచి పాటలు మీ ఆధ్వర్యంలో రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో 11వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి, కల్పలత సూపర్ మార్కెట్ వైస్ చైర్మన్ షఫీ,బిఆర్ఎస్ నాయకులు పులి రజినీకాంత్,రాచర్ల జగన్,దీపు,శివకుమార్, అయేషా ఫాతిమా, బిఆర్ఎస్వి కాకతీయ విశ్వవిద్యాలయం అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్, పొడిశెట్టి వాసు, వివేక్, మౌనిక తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సెక్రెటరీలు భాధ్యతగా విధులు నిర్వర్తించాలి

**ఎంపీఓ వెంకటేశ్వరరావు**



**యదార్థవాది, పినపాక - 6, నవంబర్ :** మండలంలోని పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో బాధ్యతగా విధులు నిర్వర్తించాలని ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలుంటాయని ఎంపివో వెంకటేశ్వరరావు స్పష్టం చేసారు. సోమవారం పినపాక మండలంలో పలు గ్రామపంచాయతీలలో ఆయన పర్యటించారు. గ్రామపంచాయతీలలో డంపింగ్ యార్డులు, స్మశాన వాటికలు పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ఉప్పాక గ్రామపంచాయతీలో పల్లె ప్రకృతి వనం, స్మశాన వాటికకు వెళ్లే రహదారిని పరిశీలించారు. వాన కాలంలో కురిసిన బారి వర్షాలకు డంపింగ్ యార్డు వెళ్ళే దారిలో కల్వర్టు దెబ్బతిన్న రహదారిని చూసి మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ రహదారిపై నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. అనంతరం ఎంపీఓ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో కార్యదర్శులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలియజేశారు. తమ పరిధిలో ఉన్న పనులను నిర్వర్తించాలన్నారు. ఉదయం 5 గంటల నుండి చెత్త సేకరణ విధిగా చేయించలన్నారు. రోడ్డు కు ఇరువైపులా నాటిన మొక్కల చుట్టూ శుభ్రం చేసి ట్యాంకుల ద్వారా నీరు పోయాలని సూచించారు. బ్లీచింగ్, శానిటేషన్ పనులు తప్పనిసరి చేయాలన్నారు. ప్రతిరోజు గ్రామపంచాయతీలలో పర్యటించి తనిఖీలు చేస్తానని నిర్లక్ష్యం కనిపిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎప్పుడూ మీ వెంటే వుంటా...

**కల్లూరు ప్రచారంలో ఎమ్మెల్యే సండ్ర**



**యదార్థవాది, సత్తుపల్లి - 6 నవంబర్ :** గత ఎన్నికల్లో నియోజకవర్గం ప్రజలు నన్ను గెలిపించి ఆశీర్వదించారు. ఎప్పుడూ రుణపడి ఉంటాను.. మరోసారి ఈ ఎన్నికల్లో గెలిపించి అసెంబ్లీకి పంపాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్య కోరారు. సోమవారం కల్లూరు మండలం ఓబుల రావు బంజర లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. మూడుసార్లు సత్తుపల్లి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నందువల్లే ప్రతి గ్రామంలో ఉండే సమస్యలపై అవగాహన ఉందన్నారు. నాలుగోసారి విజయాన్ని అందించడం ద్వారా ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంచుతానని భరోసా ఇచ్చారు. ఎన్నికల సమయంలో మాత్రమేప్రజలు గుర్తుకు వచ్చే నాయకులను, రాజకీయ పార్టీలను దూరంగా ఉంచాలన్నారు. నిత్యం మీలో ఒకడిగా ఉంటున్న తనకు ఓటు అడిగే హక్కు ఉందన్నారు. గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి మిమ్మల్ని మీరే పాలించుకునే విధంగా చేశామన్నారు. ఎంతో ముందు చూపుతో నిర్ణయం తీసుకున్న కెసిఆర్ ను మూడవసారి ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబుల్ రావు బంజర గ్రామస్తులు మేళ తాళాలతో సండ్ర కు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలొ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వారిని కూడా అరెస్టు చేసి ఓయూ పీఎస్ కు తరలించారు. నిరసన చేస్తున్న విద్యార్థులపై అక్రమ కేసులు పెట్టారని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేసారు.

## ధర్మం కోసం బీజేపీనే పోరాడుతుంది

**యదార్థవాది, కరీంనగర్, 6 నవంబరు :** ధర్మం కోసం పోరాడే పార్టీ బీజేపి అని ఎంపీ, కరీంనగర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పగించాక పార్టీని పరుగులెత్తించానని చెప్పారు. తన నామినేషన్ సందర్భంగా కరీంనగర్ లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో మాట్లాడారు. ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా ఇందులో పాల్గొన్నారు. తాను అధ్యక్షుడిగా ఉన్న సమయంలో దుబ్బాక, జీహెచ్ఎంసీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 150 రోజుల పాటు ప్రజా సంగ్రామ యాత్ర చేసి కాషాయ జెండాను తెలంగాణవ్యాప్తంగా రెపరెపలాడించానన్నారు. బీజేపీ కార్యకర్తలు ఒక్కొక్కరు 10 ఓట్లు వేయించాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రశ్నపత్రాల లీకేజీకి వ్యతిరేకంగా పోరాడితే తనపై మతతత్వ వాది అని ముద్ర వేసే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. రాజాసింగ్, నేను ధర్మం కోసమే పోరాడుతామని, ఎన్నికలు ఉన్నా, లేకున్నా తాము కాషాయ జెండాను వదిలి పెట్టమని స్పష్టం చేశారు.

## బీజేపీతోనే అభివృద్ధి

**యదార్థవాది, హైదరాబాద్, 6 నవంబరు :** సీఎం కేసీఆర్ పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగిపోయారని బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మండిపడ్డారు. హైదరాబాద్ లో సోమవారం మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలకే 'బీసీ బంధు' దక్కిందని, కేసీఆర్ పాలనలో దళితులు, బీసీలు, రైతులు ఎవరూ సంతోషంగా లేరని విమర్శించారు. సీఎం భూ దందాలకు పాల్పడుతున్నారని, అసైన్డ్, ప్రభుత్వ భూములు అమ్ముకుంటున్నారని, రూ.లక్షల కోట్లు అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వమే స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోందని ధ్వజమెత్తారు. కొందరు బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటేనని విమర్శిస్తున్నారని, అవి రెండూ ఒక్కటైతే తాను గజ్వేల్ లో ఎందుకు పోటీ చేస్తానని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ను గద్దె దించడం ఒక్క బీజేపీకే సాధ్యమని, తెలంగాణలో అభివృద్ధి జరగాలంటే కమలం పార్టీ అధికారంలోకి రావాలని ఈటల అన్నారు.

## రోడ్డుపై గ్యాస్ లీక్

**యదార్థవాది, హైదరాబాద్, 6 నవంబరు :** మేడ్చల్ జిల్లా జీడిమెట్ల కొంపల్లి సుచిత్ర ప్రధాన రహదారిపై గ్యాస్ పైప్ లీకైంది. దీంతో భారీగా మంటలు ఎగిసిపడగా జనం భయంతో పరుగులు తీశారు. ప్రధాన రోడ్డు పక్కనే ప్రమాదం జరగడంతో ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. భాగ్యలక్ష్మి గ్యాస్ సరఫరా పైక్ లీక్ అయినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ట్రాఫిక్ మళ్లించారు. సంబంధిత ఏజెన్సీ సిబ్బందికి సమాచారం అందించగా, వారు గ్యాస్ సరఫరా ఆపేశారు. అనంతరం పైప్ లైన్ కు సిబ్బంది మరమ్మతులు చేశారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు.

## నామినేషన్ దాఖలు చేసిన రేవంత్ రెడ్డి



**యదార్థవాది,వికారాబాద్, 6 నవంబరు :** వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిసిసి రేవంత్ రెడ్డి నామినేషన్ వేయడం జరిగింది. ఈయన వెంట మాజీ ఎమ్మెల్యే గుర్నాథ్ రెడ్డి తో కలసి కొడంగల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగా నాయక్ కు నామినేషన్ దాఖలు అందజేశారు.

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గుడ్ బాయ్

**యదార్థవాది,సూర్యాపేట, 6 నవంబరు :** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో వలసల హోరు జోరు రోజురోజుకు పెరుగుతుంది. తెలంగాణ రాష్ట్రానికి బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటన చేయడంతో బిజెపిలో నూతన ఉత్సాహం మొదలైంది. బీసీ సీఎం ప్రకటన వెలువడిన వెంటనే టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులు కార్యకర్తలు ఆ పార్టీలకు గుడ్ బాయ్ చెప్పి బిజెపి జెండాలను ఎత్తుకుంటున్నారు. టిఆర్ఎస్ బిజెపి పార్టీలు బీసీలను కేవలం ఓట్ బ్యాంకు గానే పరిగణించాలని ,బీసీలకు సముచిత స్థానం కల్పించింది బిజెపి అని నమ్మి పార్టీలో చేరుతున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు సమక్షంలో ఆత్మకూర్ ఎస్ మండలం పాతర్లపాడు క్రాస్ రోడ్ కి చెందిన సుమారుగా 50 మంది బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామాలు చేసి బిజెపిలో చేరారు. వారికి సంకినేని వెంకటేశ్వరరావు బిజెపి కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సంకినేని మాట్లాడుతూ, బిజెపితోనే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. మంత్రి జగదీశ్ రెడ్డి రానున్న ఎన్నికల్లో ఓడిపోవడం, ఖాయమన్నారు. కాంగ్రెస్ లో టికెట్ల లొల్లి సమస్య పోలేదన్నారు. కాంగ్రెస్ పరిస్థితి చూసి ఆ పార్టీ కార్యకర్తలే ఆందోళనలో పడ్డారని ఆయన ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్ కు రాజీనామా చేసి బిజెపిలో చేరిన పాతర్ల పహాడ్ గ్రామస్తులు.రావుల వెంకన్న,రావుల రమేష్, రావుల వెంకట రాములు ,రావుల దుర్గయ్య , రావుల రామస్వామి , దానబోయిన వెంకన్న, దానబోయిన ఉపేందర్, దానబోయిన మత్స్యగిరి ,రావుల తిరుమలేష్, దానబోయిన సారయ్య కొంతమంది పార్టీలో జాయిన్ అవ్వడం జరిగిందని తెలియజేశారు.

పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేయాలని, రైతులందరికీ మద్దతు ధర అందేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ధాన్యం కొనుగోలు అంశంలో తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.



జిల్లాలో 305 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం దిగుబడి మద్దతు ధరపై కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నామని, ఇప్పటివరకు 57 కొనుగోలు కేంద్రాలు మాత్రమే ప్రారంభించారని, వరి కోతలు వేగం పెరుగుతున్నందున వెంటనే జిల్లా వ్యాప్తంగా బుధవారం నాటికి పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అన్నారు. జిల్లాలోని ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మౌలిక వసతులు, టార్పాలిన్లు, క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు ఏర్పాటు చేయాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం 17 లోపు ఉండాలనే అంశాలపై రైతులకు విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సరఫరా చేసే సమయంలో వాహనాలు పరిమితికి లోబడి మాత్రమే ధాన్యం నింపాలని, ఓవర్ కెపాసిటీ కావద్దని కలెక్టర్ పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో వరి సాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళికబద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలుకు రైస్ మిల్లర్ల వద్ద ఉన్న గన్ని బ్యాగుల నాణ్యత పరిశీలించాలని, కొనుగోలు కేంద్రాలకు రైస్ మిల్లర్లను అలాట్ చేస్తూ గన్ని బ్యాగులు సరఫరా చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీధర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



**యదార్థవాది, సత్తుపల్లి, 6 నవంబర్ :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం రేగళ్లపాడు గ్రామంలో వేంచేసిన శ్రీ సీతారామ చంద్ర ఆలయానికి ఆదివారం భూమి పూజ శాస్త్రోక్తంగా నిర్వహించారు. రూ.20 లక్షల వ్యయంతో పునర్నిర్మించానున్న ఈ భూమి ఆలయాల అభివృద్ధి ప్రదాత, అన్నపురెడ్డిపల్లి శివాలయ పునర్నిర్మాణ ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించడం జరిగింది. ఈ క్రతువును సిద్ధాంతి కర్త వెల్లటూరి ప్రసాదాచార్యుల వేద మంత్రాలతో, ఆలయ చైర్మన్ జవాజి రాజు, గ్రామ ప్రజలు నడుమ భూమి పూజ హైందవ యుక్తంగా చేసారు. ఈ కార్యక్రమానికి వడ్డే సత్యం, ఎస్ కే భాషా, వెంకటాచారి, ఎస్ కే సైదులు, ఇనుప నూరి రాంబాబు, చల్ల పెద్ద లక్ష్మణరావు, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు.

# దొంగలను సీఎం చేయకూడదు

**వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల**

**యదార్థవాది, హైదరాబాద్, 6 నవంబరు :** వచ్చే ఎన్నికల్లో దొంగలకు ఓటు వెయ్యకూడదు. దొంగలను సీఎం చేయకూడదు. రేవంత్ ను నేను దొంగా అనడం లేదు. దొంగా అని నేను అంటే మీరు రేవంత్ రెడ్డి దొంగ అని అడుగుతున్నారు. రేవంత్ రెడ్డి గారిని నేను దొంగ అనడం కాదు. ఇటీవల సుప్రీం కోర్టులో కేసు కొట్టేయాలని రేవంత్ రెడ్డి రిక్వెస్ట్ చేస్తే. వీళ్లు దోషులే అని న్యాయ స్థానం చెప్పింది. ఇటీవల రేవంత్ రెడ్డి గారిని రేటెంత రెడ్డి అని ఆరోపిస్తున్నది నేను కాదు వాళ్లు వేరే ఉన్నారని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి షర్మిల అన్నారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. అన్ని పార్టీల్లో దొంగలుంటారు. ఆ దొంగలు ముఖ్యమంత్రులు కాకూడదు. నాకు ఎవరో ఏదో కిరీటం పెడతారని చేయలేదు. ఇది తెలంగాణ ప్రజల కోసం తీసుకున్న నిర్ణయం.

ఎందుకంటే ఈ పార్టీ పెట్టిందే తెలంగాణ ప్రజల కోసం. నా నిర్ణయాలు తెలంగాణ ప్రజలకోసమే తీసుకున్న నిర్ణయం. మా పార్టీలో కూడా ఎంతో మంది ఈ విషయాన్ని జీర్ణించు కోలేకపోతున్నారు. నేను ఒక్క విషయం చెప్పాలనుకుంటున్నా. వైయస్ఆర్ చెప్పిన విషయం. పార్టీలు ఉన్నది ప్రజల కోసమే. వైయస్ఆర్ స్వంత పార్టీ ముఖ్యమంత్రుల మీద కూడా పోరాటం చేశారు. నేను కూడా అదే చెప్తున్నా మనకు పార్టీలు, పదవులు ముఖ్యం కాదు. తెలంగాణ ప్రజలు ముఖ్యం. నాకెంత బాధ ఉండాలి. 3800 కిలోమీటర్లు ఎండనకా వాననకా తిరిగాను. ఎన్ని రోజులు 25 కిలోమీటర్లు నడిచిన రోజులు కూడా ఉన్నాయి. కాలు తీస్తే కాలు పడదేమో అన్న ఇబ్బందిలో కూడా నడిచాను. ఈ రోజు ఈ త్యాగం చేసినందుకు నాకు ఎంత బాధ ఉండాలి. ఎవరండి తెలంగాణ ద్రోహులు. పాదయాత్రలో ప్రతి చోట ప్రజల సమస్యల గురించి మాట్లాడాను. మీరు ఇచ్చిన వాగ్దానాలు ఎందుకు నిలబెట్టుకోవడం లేదని ప్రశ్నించినందుకా మేము తెలంగాణ ద్రోహులం. డబుల్ బెడ్ రూం ఇండ్లు, రుణమాఫీ, పోడు భూములు, మైనార్టీలకు 12శాతం రిజర్వేషన్, ఉద్యోగాలు ఇవ్వడం లేదని మేము అడిగినందుకా తెలంగాణ ద్రోహులం..?



ఒక్క గ్రూప్ 1 ఉద్యోగం కూడా రాలేదు తెలంగాణ వచ్చినప్పటి నుంచి...? వరి ఏస్తే ఉరి అన్న ముఖ్యమంత్రి తెలంగాణ ద్రోహి. కేసీఆర్ గద్దాలు పెంచుకుని దొంగ దీక్షలు పెంచారు. మీరు ఏ రోజు ఆస్తులు, ప్రాణాలు త్యాగం చేయలేదు. మీరు అసలైన తెలంగాణ ద్రోహులు. తెలంగాణ ప్రజల నెత్తిన ప్రతి ఒక్కరి నెత్తిమీద అప్పులు చేసి పెట్టారు. మీరు పెద్ద గడీలు కట్టుకుని బతుకుతున్నారు. ప్రజలను మాత్రం అప్పుల పాలు చేశారు. ఎవరికున్న ఇన్ సెక్యూరిటీలు వాళ్లకుం టాయి. తెలంగాణ ప్రజల గురించి ఎవరికి పట్టింది. మీరు త్యాగం చేశానని చెబుతున్నారు. రేపు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీది మేజర్ పాత్ర అనుకోవచ్చా..? నేను ఏదీ ఆశించి ఇది చేయలేదని అన్నారు. తెలంగాణ ప్రజలకు సర్కారు మారాలి. మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అయితే ఇంకెన్ని ఘోరాలు చూడాల్సి వస్తుందోనని. నేను ముందు నుంచే భయపడి ఈ నిర్ణయం తీసుకున్నాను. నేను తెలంగాణ రాజకీయా ల్లో అడుగు పెట్టిన మొట్టమొదటి రోజే సంబంధం లేదని చెప్పిన.. సజ్జల రామకృష్ణారెడ్డి గారు ఏ సంబంధం ఉందని నాగురించి ఈ రోజు మాట్లాడుతున్నారు. మేం అయితే సంబంధం లేదని అనుకుంటున్నం. ఈ రోజు మీరు మాట్లాడుతున్నారంటే మీరు మళ్లీ సంబంధం కలుపుకోవలనుకుంటున్నారా..? ఏం అనుకోవాలి మేము..? కేసీఆర్ బహిరంగగానే సింగిల్ రోడ్ అయితే ఆంధ్ర, డబుల్ రోడ్ అయితే తెలంగాణ అని చెబుతున్నారు. చీకటి అయితే ఆంధ్ర, వెలుతురు అయితే తెలంగాణ అని చెబుతున్నారు. మరి దానికి ఏం సమాధానం చెబుతారు చెప్తారు సజ్జల గారు. ముందు మీ సంగతి మీరు చూసుకోండి. ఎవరికైనా ఇదే సమాధానం. ప్రధాని మోడీని డిమాండ్ చేస్తున్నాం. దమ్ముంటే కాళేశ్వరం ప్రాజెక్ట్ మీద సిబిఐ విచారణ కు ఆదేశాలు ఇవ్వండి. బీజేపీ, బీఆర్ఎస్ తోడు దొంగలు. ఇక్కడ గెలిచిన బీజేపీ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ కి మద్దతు ఇస్తారు. ఇక్కడ గెలిచిన బీఆర్ఎస్ ఎంపీలు లు కేంద్రంలో బీజేపీ కి మద్దతు ఇస్తారు. ఈడి ఏమో మోడీ చేతుల్లో ఉంది. ఐటీ అమిత్ శా చేతుల్లో ఉంది. ప్రతిపక్ష లీడర్ల పై ఐటి దాడులు చేయించే మోడీకి కాళేశ్వరం మాత్రం కనిపించదు. వెంటనే మెగా కృష్ణారెడ్డి ,కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు కమిషన్ వేయాలని ఆమె అన్నారు.

## కేసీఆర్ సభకు స్పందన కరువు



(మొదటి పేజీ తరువాయి భాగం)

వినిపిస్తున్నాయి. వనమా కు నియోజకవర్గంలో మంచి పేరు, ఆధారాభిమానాలు వున్నప్పటికి క్యాడర్ లోపాలు కొంతకాలంగా ఇబ్బంది కరంగా మారాయి. ఇటీవలే నెలకొన్న 20 పైబడి బిఆర్ ఎస్ కౌన్సిలర్ల తిరుగు బాటు ప్రభావం కూడా సభానిర్వహణపై పై పడినట్లు తెలుస్తుంది. కొత్తగూడెం బలంగా ఉందని ఇంతకాలం చెప్పుకుంటూ వచ్చిన బిఆర్ ఎస్ నేతల ప్రచారం సీఎం సభతో తేటతెల్లం అయిందని చెప్పుకుంటున్నారు. లక్ష మంది తో భారీ సభ జరగబోతుందని విస్తృత ప్రచారం చేసినప్పటికి సగం కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. ఆమేరకు సక్సెస్ కాకపోగ లెక్క "ఉల్టా పడిందని' సర్వత్రా నియోజకవర్గంలో చర్చ జరుగుతుంది. ఇక్కడి నేతల అంతర్గత విభేదాలు ఈ ఆశీర్వాద సభ అడ్డం పట్టిందని చెప్పుకుంటున్నారు. దీనికోసం భారీఎత్తున ఖర్చుకూడా చేసారని టాక్ వచ్చింది. మరీ ఎన్నికల అధికారులు ఏమేరకు ఈ సభ ఖర్చులు అభ్యర్థి పేర రాసారో ఎవరికి తెలియదు. కాగా కొత్తగూడెం భిన్న పరిస్థితులపై ముఖ్యమంత్రి కేసీఆర్ సైతం కొంత అసహనంగా ఉన్నట్లు తెలిసింది. అందుకే ఇక్కడి పరిస్థితులు గమనించిన కేసీఆర్ సభలో ఒక మాట అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ తరహాలోనే....సభాముఖంగా నే 'నన్ను చూసి ఓటయండి' అంటూ కేసీఆర్ అభ్యర్థించడం విచిత్ర పరిస్థితిని కారక ఐమైందంటున్నారు. జిల్లాలో వేగవంతమైన మంత్రిగా పేరున్న పువ్వాడ అజయ్ కుమారు, బలమైన ఎంపీలు నామ నాగేశ్వరరావు, రవిచంద్ర లాంటి దిగ్గజాలు ఉండికూడా సభను అనుకున్న మేర సక్సెస్ చేయలేక పోవడం గమనార్హం. లక్ష మంది లక్ష్యంగా చేయట్టిన ఈ భారీయేర్పట్ల సభకు సగం మందికూడా రాకపోవడంతో సీఎం కేసీఆర్ ముఖంలో ఆనందం కనిపించక పొగ అసహనం ఏర్పడింది. సీఎం సభలో మాట్లాడు తుండగానే ప్రాంగణం నుంచి మహిళలు, ముఖ్యంగా యువకులు బయిటికి దారి తీయడం విస్మయానికి గురి చేసింది. కెసిఆర్ ప్రసంగం నడుస్తుండగానే కొందరు కొత్తగూడెం మహిళలు తాగు నీటి సమస్యపై, తమకు అందని పథకాలపై బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేయడం కనిపించింది. సభ నుంచి బయటకు వస్తున్న అనేక మందిని ప్రైమ్ టైమ్ ప్రశ్నించడం జరిగింది. ఎందుకు బయిటికి వెళ్తున్నారని... వాళ్ళ సమాధానం విడ్డూరంగా గా వచ్చింది. డబ్బులిస్తే సభకు వచ్చాము... లేకుంటే వీడి మొఖం చూడటానికి తామొస్తమా... వీడికి ఓట్లేస్తమా అంటూ చాలా వ్యాంగగా అన్నారు. ఈ పరిణామమంతో ఏదో "అండర్ కరెంట్ ' ప్రజల్లో నిశ్శబ్ద యుద్ధంలా పనిచేస్తున్నట్లు అనిపిస్తుంది. అనేక మంది మహిళలు ఒకరంకగా శాపనార్థాలు కూడా పెట్టడం కనిపించింది. అదేవరుసగా బయటికి వస్తున్న యువకులను కూడా ప్రైమ్ టైమ్ రిపోర్టర్ అడగడం జరిగింది. పథకాలు తమకు ఇస్తామని స్థానిక లీడర్లు మాటిచ్చారు... మీటింగ్ కు రాకుంటే లిస్టులో పేర్లుండవని బెదిరించినరు అందుకే వచ్చాము... హాజరు పడింది వెళ్లిపోతున్నాము... ఈ కేసీఆర్ మాయ మాటలు తమకు తెలుసు అంటూ ఎద్దేవ చేస్తూ వెళ్లిపోవడం జరిగింది. మొత్తం రాష్ట్రాన్ని కెసిఆర్ సర్వనాశనం చేసాడు మళ్ళీ కెసిఆర్ కి ఓటు వేస్తామా. పొడా..అంటూ మహిళలు కొందరు సభా ప్రాంగణంలోనే అందరి ముందు చెప్పడం ఆశ్చర్యానికి గురి చేసింది. అనుకున్న జనం రాక పోవడంతో కేసీఆర్ కూడా మంత్రిని, ఇంచార్జిలను, నాయకులను క్లాస్ పీకినట్లు తెలుస్తుంది. సభ అనుకున్న మేర లక్ష మందితో జరకగక పోవడంతో అభ్యర్థి తోపాటు ముఖ్యనాయకులు లోపల విశ్లేషణలు చేసుకుంటున్నట్లు తెలిసింది.

# మంథనిలో జరిగే కెసిఆర్ ఆశీర్వాద సభకు తరలిరండి..!

**బిఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కిషన్ రెడ్డి**



**యదార్థవాది, కమాన్‌పూర్, 6 నవంబరు :** మంథని నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి కే. సీ. ఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని, ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కమాన్ పూర్ మండల బీ. ఆర్. ఎస్ పార్టీ నాయకులు కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని బీ. ఆర్. ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్, జూలపల్లి, గుండారం, పేరపల్లి, రొంపికుంట, నాగారం, పెంచికల్ పేట్, సిద్దిపల్లె, గొల్లపల్లి గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, బీ. ఆర్. ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కార్మికులు, కర్శకులు, అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ నాయకులు దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నారని ఏద్దెవా చేశారు. కమాన్ పూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఆ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికే మళ్ళీ కండువాలు కప్పి చేర్చుకోవడం విడ్డురంగా ఉందాన్నారు. బీ. ఆర్. ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ద్యేయంగా పని చేసిందన్నారు. మంథని నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాల్లో తోడుంటా.. పుట్ట లింగమ్మ చారిటేబుల్ ట్రస్ట్ పేరుతో మంథని నియోజకవర్గ బీ. ఆర్. ఎస్ అభ్యర్థి, జడ్పీ చైర్మన్ పుట్ట మధు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల మనస్సులో నిలిచాడన్నారు. మంథనిలో మరోమారు బీ. ఆర్. ఎస్ అభ్యర్థి పుట్ట మధు గెలవడం తాద్యమని, మళ్ళీ రాష్ట్రంలో కే. సీ. ఆర్ సారథ్యంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో బీ. ఆర్. ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, ఎంపిపి రాచకొండ లక్ష్మి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు గడప కృష్ణమూర్తి, మండల ఎంపిటిసిల ఫోరమ్ అధ్యక్షులు బోనాల వెంకటస్వామి, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షులు బొల్లపెల్లి శంకర్ గౌడ్, మహిళ విభాగం మండల అధ్యక్షురాలు పొన్నం రాజేశ్వరి, వైస్ ఎంపిపి ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, జిల్లా నాయకులు ఇనంగంటి రామారావు, సర్పంచ్ లు నీలం సరిత, తాటికొండ శంకర్, కొండ వెంకటేష్, మాజీ జడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, ఏ. ఎం. సి వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, మాజీ పి. ఏ. సి. ఎస్ చైర్మన్ బాద్రపు మల్లేష్, ఉప సర్పంచ్ లు బొజ్జ రాజసాగర్, పోలుదాసరి సాయికుమార్, నాయకులు నీల రాజయ్య, పోలుదాసరి వినోద్, అబ్బిడి సంతోష్ రెడ్డి, నీలం శ్రీనివాస్, అనవేన లక్ష్మీరాజం, మేరుగు వెంకటేశ్వర్లు, సూద్దాల మూర్తి, బంగారు గట్టయ్య, తోట వీరయ్య, బొల్లపెల్లి లక్ష్మయ్య గౌడ్, కొండ రమేష్, రేగుల మొగిలి, దాసరి రాంచంద్రం, భూంపెల్లి మల్లేష్, భీమయ్య, గోడిసేల స్వామిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.



సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు, అధికారులు ఆలయ సంప్రదాయం ప్రకారంగా పూర్ణకుంభం స్వాగతం పలికారు. గవర్నర్ దంపతులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనము అందజేశారు. ఆలయ ఈవో గీతారెడ్డి గవర్నర్కు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. నల్లు ఇంద్రసేనారెడ్డి గవర్నర్ హోదాలో తొలిసారిగా కుటుంబ సమేతంగా యాదాద్రి స్వామివారిని దర్శించుకున్నారు.

## పద్నాలుగు రోజుల పాటు తెలంగాణలో రాహుల్, ప్రియాంకాల పర్యటన

**యదార్థవాది, హైదరాబాద్, 6 నవంబరు :** తెలంగాణలో రాహుల్ గాంధీ, ప్రియాంక పర్యటనలు ఖరారు అయింది. ఈ నెల 15 నుంచి 28వ తేదీ వరకూ తెలంగాణలో రాహుల్ గాంధీ, ప్రియాంక పర్యటనలు కూడా ఖరారయ్యాయి. ఇద్దరూ దాదాపు పథ్నాలుగు రోజుల పాటు తెలంగాణలోనే ఉండి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటాని సమాచారం.

## ఢిల్లీ వెంకన్న ఆలయం చైర్పర్సన్గా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**యదార్థవాది, ఢిల్లీ, 6 నవంబరు :** ఢిల్లీ తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర దేవస్థానం సలహా మండలి చైర్పర్సన్ గా వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రమాణస్వీకారం చేసారు. సోమవారం ఉదయం దేవాలయ మంటపంలో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రమాణస్వీకారం చేయించారు.

## అగ్రతారల చెవుల్లో బీజేపీ 'కమలం' పువ్వు

### కాషాయంపై మహిళల నేతల ఆగ్రహం

**యదార్థవాది, హైదరాబాద్, 6 నవంబరు :** అగ్రతారల చెవుల్లో బీజేపీ 'కమలం' పువ్వు పెట్టింది. టికెట్ ఆశించిన నాయికలకు కమలం పార్టీ మొండిచెయ్యి చూపించింది. అధ్యక్షా..అనే పిలుపు కోసం ఆశపడ్డ అలనాటి హీరోయిన్లకు బీజేపీ నిరాశే మిగిల్చింది. రెండో, మూడో జాబితాలోనైనా స్థానం దక్కుతుందని ఆశించినా.. భంగపాటే ఎదురవడంతో పార్టీని వీడే ఆలోచనలో ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీనితో బీజేపీపై మహిళా నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాషాయం పార్టీలో తమకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని మండిపడుతున్నారు. సికింద్రాబాద్ సీటును మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బండ కార్తీకారెడ్డి కూడా ఆశించారు. ఆమె సహా మరో నలుగురు మహిళలు కూడా దరఖాస్తు చేసుకున్నారు. జూబ్లీహిల్స్ సీటు కోసం పద్మ, కీర్తి, జీవితారాజశేఖర్ పోటీ పడగా.. వారిని కాదని దీపక్ రెడ్డికి కట్టబెట్టారు. అంబర్పేట్ టికెట్ ఆశించిన మహిళా మోర్చా అధ్యక్షురాలు గీతామూర్తికి కూడా నిరాశే ఎదురైంది. సనత్నగర్ సీటును ఆకుల విజయ కోరగా ఆమెకు నిరాశే మిగిలింది. మాజీ ఎమ్మెల్యే జయసుధ సికింద్రాబాద్ సీటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. పార్టీ అగ్రనాయకత్వం జయసుధ సికింద్రాబాద్ నుంచి బరిలో ఉంటారని సంకేతాలివ్వడంతో ఆమె స్థానికులతోనూ సమావేశమయ్యారు. కానీ చివరకు ఆమెకు బీజేపీ షాకిచ్చిందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు దీంతో మహిళలకు బీజేపీ అన్యాయం చేసిందని విమర్శలు వస్తున్నాయి. బీజేపీ సీనియర్ నాయకురాలు రాములమ్మది మరో కథ. ఎప్పటి నుంచో పార్టీలో ఉన్నా.. ఆమె అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. పార్టీలో ప్రాధాన్యం తగ్గడంతో ఆగ్రహంతో ఉన్నారు.

## గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు

(మొదటి పేజీ తరువాయి భాగం)

దిగింది. నెల రోజులుగా ఉగ్రవాద సంస్థ హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ పై గత నెల ఇజ్రాయెల్పై ఉగ్రవాద సంస్థ హమాస్ మెరుపు దాడులకు దిగిన విషయం తెలిసిందే. ఇక ఇజ్రాయెల్ సైతం హమాస్పై యుద్ధం ప్రకటించి.. గాజా స్ట్రిప్పై భీకర దాడులకు దిగింది. నెల రోజులుగా ఉగ్రవాద సంస్థ హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ సైనిక చర్యలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. గాజాను నలువైపులా చుట్టుముట్టి.. నగరాన్ని రెండు భాగాలుగా విభజించినట్లు తాజాగా ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.ఈ మేరకు ఇజ్రాయెల్ ఆర్మీ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మాట్లాడుతూ.. 'గాజా నగరాన్ని మేం నలువైపులా చుట్టుముట్టాం. ఆ నగరాన్ని ఉత్తర గాజా, దక్షిణ గాజాగా విభజించాం. యుద్ధంలో ఇది చాలా ముఖ్యమైన దశ' అని అన్నారు. కాగా, ఉత్తర గాజాలో ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే భీకర దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఇజ్రాయెల్ దళాలు గాజా దక్షిణ ప్రాంతానికి చేరుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 48 గంటల్లో అటు వైపు నుంచి గాజా భూభాగంలోకి అడుగుపెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది.నిక చర్యలు కొనసాగిస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు చేసుకుంది. గాజాను నలువైపులా చుట్టుముట్టి.. నగరాన్ని రెండు భాగాలుగా విభజించినట్లు తాజాగా ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది.ఈ మేరకు ఇజ్రాయెల్ ఆర్మీ అధికార ప్రతినిధి డేనియల్ హగారీ మాట్లాడుతూ.. 'గాజా నగరాన్ని మేం నలువైపులా చుట్టుముట్టాం. ఆ నగరాన్ని ఉత్తర గాజా, దక్షిణ గాజాగా విభజించాం. యుద్ధంలో ఇది చాలా ముఖ్యమైన దశ' అని అన్నారు. కాగా, ఉత్తర గాజాలో ఇజ్రాయెల్ దళాలు ఇప్పటికే భీకర దాడులు చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఇజ్రాయెల్ దళాలు గాజా దక్షిణ ప్రాంతానికి చేరుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 48 గంటల్లో అటు వైపు నుంచి గాజా భూభాగంలోకి అడుగుపెట్టే అవకాశాలు ఉన్నట్లు తెలిపింది.

ముఖ్యమంత్రి

**యదార్థవాది, కమాన్ పూర్, 6 నవంబరు :** కోట్లాది రూపాయలు గంగపాలు చేసిన కాళేశ్వరం ప్రాజెక్టుపై సమాధానం చెప్పిన తర్వాతనే మంథని గడ్డపై బహిరంగ సభ పెట్టాలని కమాన్ పూర్ మండల శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు జిల్లా ప్రధానకార్యదర్శి ఆడేపు రమేష్ మండల అధికార ప్రతినిధి చొప్పరి శేఖర్ ప్రశ్నించారు. సోమవారం కమాన్ పూర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ..కాళేశ్వరం ప్రాజెక్టుతో మంథని రైతాంగానికి ఒరిగిందేమీ లేదని దీంతో బ్యాక్ వాటర్ తో పొలాలు జలమయమై పంటలు మునిగిపోతున్నాయని ఆరోపించారు. మీ మానస పుత్రిక కాళేశ్వరం ప్రాజెక్టు మట్టిలోకొట్టుకుపోయిందని అన్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన కాళేశ్వరం నేడు నవ్వులపాలైందని అన్నారు.వామన్ రావు నాగమణి దంపతుల ఆత్మలు శోభిస్తున్నాయని పేర్కొన్నారు.మంథనిలో జరిగేబహిరంగ సభలో వామన్ రావు దంపతుల మృతి పై మౌనం పాటించాలని కేసీఆర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కుక్క



రవి,మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ అఫ్సర్, వైస్ప్రెసిడెంట్ బాద్రపు శంకర్, గ్రామ శాఖ అధ్యక్షులు కోనీతము శ్రీనివాస్, బుస తిరుపతి, పిడుగు శనీకర్,కార్యదర్శి చట్ల రాయమల్లు, డైరెక్టర్ శ్రీ మూర్తి, బోగె రమేష్,బొజ్జ సతీష్,మట్ట శంకర్, చిప్పకుర్తి కనుకయ్య, పెండ్యాల రాజు,యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఈరుగురల రాజు,కుషన్ రవి,బిల్లా వెంకటేష్,అబ్బేంగుల కొమురయ్య, బుస మాతంగి సదానందనీ, అనవేన వేణు, పిడుగుస్వామి, అనావేనమల్లేష్ ,పిడుగు రాజు,కోటగిరి ప్రసాద్,మామిడి రాజు, అరిసె ఎల్లయ్య గుండా నరసయ్య విజ్జగిరి సదయ్య తదితరులు ఉన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి

### బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి

**యదార్థవాది, హుజురాబాద్, 6 నవంబరు :** ఇరవై ఏళ్లుగా చేయని అభివృద్ధి 5సంవత్సరాల్లో చేసి చూపిస్తాను .పేదోళ్ల కళ్ళలో ఆనందమే చూడడం కోసమే కొత్త మేనిఫెస్టో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ తరఫున పోటీ చేస్తున్న నాకు ఒకఅవకాశం కల్పించాలంటూ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సోమవారం కమలాపూర్ మండలంలోని గుండేడు, కొత్తపల్లి, కన్నూరు, బీంపల్లి గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణరాష్ట్ర ఏర్పాటు నుంచి ఇప్పటివరకు ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. దేశంలోనే ఎక్కడలేని విధంగా రైతు రుణమాఫీ, రైతులకు వ్యవసాయానికి 24గంటలు కరెంటు అందించి రైతుబిడ్డగా పేరుగాంచాడు అన్నారు. గుండేడు గ్రామంలో ఇచ్చిన మాట ప్రకారమే కుల సంఘాల భవనాలతో పాటు గుడులను కట్టించామని అన్నారు. గత 20 సంవత్సరాలుగాఏడుసార్లు ఇక్కడి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను గెలిపిస్తే నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. ఉప ఎన్నికల కష్టకాలంలో కూడా గెలిపిస్తే కనీసం రెండున్నర సంవత్సరాలుగా ఒక్కసారి కూడా నియోజ వర్గానికి రాకపోవడం బాధాకరమన్నారు. నాకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఐదు సంవత్సరాలలోపు హుజురాబాద్ ను సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఐదుసంవత్సరాలలో హుజురాబాద్ ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయకుంటే మరోసారి ఓటు కోసం మీ ముందుకు రానని అన్నారు. గత 15 సంవత్సరాలుగా మీకోసమే సేవసేవ చేస్తున్నానని, ఒక్కసారి ఎమ్మెల్యేగెలిపిస్తే మరింత సేవ చేసుకునే అవకాశం ఇవ్వాలంటూ వేడుకున్నారు. పేదోళ్ల కోసం కేసీఆర్ కొత్త మేనిఫెస్టోను రూపొందించారని అన్నారు. మేనిఫెస్టోలో ముఖ్యంగా రెండు వేల పెన్షన్ 5000 చేస్తామని,వికలాంగుల పెన్షన్ 4000 నుంచి 6వేలకు పెంచనున్న మన్నారు. మహిళల కోసం సౌభాగ్య లక్ష్మి పథకం కింద ప్రతినెల 3000 రూపాయలు ఇవ్వనున్నామని, అలాగే గ్యాస్ సిలిండర్ ని కూడా కేవలం400కే అందిస్తామన్నారు.



ఆరోగ్యశ్రీ పథకాన్ని ఐదు లక్షల నుంచి 15 లక్షలకు పెంచనున్నామని, కెసిఆర్ ధీమా ఇంటింటికి భీమా అనే పథకం ద్వారా రేషన్ కార్డు ఉన్న ఇంట్లో ప్రమాదవశాత్తు ఎవరైనామరణిస్తే ఆ కుటుంబానికి 5లక్షలు ప్రభుత్వం తరఫున అందిస్తామన్నారు.

వేరువేరుగా జరిగిన కార్యక్రమాల్లో గుండేటి జడ్పిటిసి కళ్యాణి, లక్ష్మణ్ రావు,సర్పంచ్ లక్మన్ రావు, సాంబయ్య గౌడ్, మాజీ సర్పంచ్ తిరుపతి రావు, సత్యనారాయణ రావు, రైతు కమాన్ వయా సమితిఅధ్యక్షుడు శ్రీనివాస్, భీంపల్లి గ్రామ సర్పంచ్ కుమారస్వామి, గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ లతోపాటు వార్డ్ మెంబర్లు నాయకులు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

పాడి శాలిని రెడ్డి మాట్లాడుతూ 15 ఏళ్లుగా మీ మధ్యలోనే తిరుగుతున్నాం మీ ఆడబిడ్డగా కొంగు చాపి అభ్యర్థిస్తున్న ఒక్క అవకాశం ఇవ్వండి గత 15 సంవత్సరాలుగా మేము ప్రజాసేవ కోసమే మీ మధ్యలోనే తిరుగుతున్నామని ఒక్కఅవకాశం ఇచ్చి మీకు సేవ చేసుకునే భాగ్యాన్ని కల్పించాలంటూ హుజురాబాద్ నియోజకవర్గం అభ్యర్థి కౌశిక్ రెడ్డి సతీమణి శాలిని కోరారు. మీ ఆడబిడ్డగా కొంగు చాపి అభ్యర్థిస్తున్న కావకాశం ఇవ్వమనిప్రాధేయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీకి మరోసారి ఓటు వేసి గెలిపించాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కౌశిక్ రెడ్డిని గెలిపిస్తే రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంతోమీకు సేవ చేస్తూ హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధి చేస్తామన్నారు.

# ఢిల్లీ ఉద్యోగులకు దీపావళి బోనస్

**యదార్థవాది, న్యూఢిల్లీ, 6 నవంబరు :** దీపావళి సందర్భంగా ఢిల్లీ ఆప్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఉద్యోగులకు బోనస్ ప్రకటించింది. గ్రూప్ బీ నాన్ గెజిటెడ్, గ్రూప్ సీ ఉద్యోగులకు రూ.7 వేల బోనస్ ఇస్తున్నట్టు తీపి కబురు చెప్పారు. ప్రెస్ బ్రీఫింగ్‌లో భాగంగా ఈ ప్రకటన చేశారు అరవింద్ కేజ్రీవాల్. దీపావళి బోనస్ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.56 కోట్లు కేటాయించిందని వెల్లడించారు. గ్రూప్ః, గ్రూప్ అ కి చెందిన మొత్తం 80 వేల మంది ఉద్యోగులకు ఈ బోనస్ అందనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల బాగోగులు చూసుకోవడంలో తమ ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. భవిష్యత్‌లోనూ ఇదే విధంగా ప్రోత్సాహకాలు అందిస్తామని చెప్పారు. "దీపావళి సందర్భంగా గ్రూప్ బీ నాన్ గెజిటెడ్, గ్రూప్ సీ ఉద్యోగులకు రూ.7 వేల బోనస్ ఇస్తాం. దాదాపు 80 వేల మంది ఉద్యోగులకు ఈ బోనస్ అందుతుంది. అందుకోసం ప్రభుత్వం రూ.56 కోట్లు కేటాయించనుంది"విద్య, ఆరోగ్యం, మౌలిక వసతుల విషయంలో ఢిల్లీ ప్రభుత్వం ఎప్పుడూ ఓ అడుగు ముందే ఉంటుందని, 8 ఏళ్లుగా ప్రజల ఆకాంక్షల మేరకే పని చేస్తున్నామని స్పష్టం చేశారు. ఢిల్లీ అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి కీలక పాత్ర పోషించారని వివరించారు. వాళ్ల శ్రమ వల్లే ఢిల్లీని ఇలా అభివృద్ధి చేయగలిగామని తెలిపారు. నవంబర్ 1వ తేదీన కూడా అరవింద్ కేజ్రీవాల్ ఓ కీలక ప్రకటన చేశారు. మున్సిపల్ కార్పొరేషన్‌లోని కొందరు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. 6,494 పారిశుద్ధ్య కార్మికులను పర్మినెంట్ చేస్తున్నట్టు చెప్పారు. దీపావళి సందర్భంగా వాళ్లకు ప్రభుత్వం ఇచ్చే కానుక ఇదేనని వెల్లడించారు. "మున్సిపల్ కార్పొరేషన్ హౌజ్‌లో మీటింగ్ జరిగింది.

# చిత్తశుద్ధితో 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాం

### సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం

**యదార్థవాది, మధిర, 6 నవంబరు :** సీఎల్పీ నేత, మధిర కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్క సోమవారం నాడు ఎర్రుపాలెం మండలం, రామన్నపాలెం లో ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున తరలివచ్చిన కార్యకర్తలు వందలాది బైక్లతో ర్యాలీ నిర్వహించి భట్టి జిందాబాద్.. భట్టి సీఎం అంటూ నినాదాలను హోరెత్తించారు. దారి పొడవున బంతిపూల వర్షం కురిపించి ప్రజలు, పార్టీ శ్రేణులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. గ్రామంలో జరిగిన ఎన్నికల సభలో ప్రజలను ఉద్దేశించి భట్టి విక్రమార్క ప్రసంగించారు.

భట్టి విక్రమార్క మాట్లాడుతూ బిఆర్ఎస్ కు ఓటు వేయకుంటే సంక్షేమ పథకాలు బందు చేస్తామని భయపెట్టి ఓట్లు వేయించుకునే పరిస్థితి తెలంగాణలో లేదు. దొరల ప్రభుత్వానికి చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం తీసుకొస్తున్నది. ప్రజల సంపదని దోపిడి చేసి అత్యంత అవినీతిపరులుగా బిఆర్ఎస్ పాలకులు మారారని అన్నారు. బిఆర్ఎస్ పాలకుల అవినీతి దోపిడి వల్లనే తెలంగాణ రాష్ట్రం సమగ్ర అభివృద్ధి జరగలేదు. రాష్ట్ర సంపద ప్రజలందరి పంచాలన్న రాహుల్ ఆకాంక్షలు నెరవేరుస్తాం. ప్రజల సంపద ప్రజలకు చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు అధికారంలోకి తెచ్చుకోవాలి. దళిత బంధు పథకం కంటే మెరుగ్గా కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పథకం తీసుకువచ్చి దళితుల అభ్యున్నతికి పాటుపడుతుంది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలుకు నిధులు ఎక్కడివని కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావులు మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు.

రాష్ట్ర రాబడి, బడ్జెట్పై ఆర్థిక లెక్కలు తెలిసిన వ్యక్తిగా చెబుతున్నాను. ఆరు గ్యారంటీలు అమలు చేయడానికి రాష్ట్రంలో పుష్కలంగా ఆర్థిక సంపద ఉంది. ఆరు గ్యారెంటీల అమలుకు పాలకుల ఆర్థిక దోపిడిని అరికడితే చాలు... వాటిని అమలు చేయడం పెద్ద కష్టం కాదు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అవినీతి దోపిడీకి తావులేదు. చిత్తశుద్ధితో 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తాం. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలనే బిఆర్ఎస్ కాపీ కొట్టి మేనిఫెస్టోగా ప్రకటించింది. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు ఉద్యోగాలు ఇవ్వలేదు. రైతులకు పావలా వడ్డీ రుణాలు ఇవ్వలే, సబ్సిడీ ఎరువులు ఇవ్వలే, మద్దతు ధర ఇవ్వలే, మహిళలకు పావుల వడ్డీ రుణాలు ఇవ్వలే, పేదలకు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేసే తొమ్మిది రకాల నిత్యవసర సరుకులకు మంగళం పాడింది. అమ్మహస్తం పథకం అటక ఎక్కించి రేషన్ దుకాణాలను బియ్యం దుకాణాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం మార్చింది. మహిళలు పెళ్లీడు వచ్చేనాటికి కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చిన రెండు లక్షల పదహారువేల రూపాయల బంగారు తల్లి పథకాన్ని చంపేసి బిఆర్ఎస్ ప్రభుత్వం కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం తెచ్చి లక్ష రూపాయలు మాత్రమే ఇవ్వడం దౌర్భాగ్యమని అన్నారు.



**యదార్థవాది,విజయవాడ, 6 నవంబరు :** తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న ఐదు రోజులు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. తెలుగు రాష్ట్రాలకు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రానున్న ఐదు రోజులు తెలంగాణలో వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. భారీ నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. రేపు మోస్తరు వర్షాలు కురుస్తాయని ఆ తర్వాత భారీ వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది.

### ఏపీలోనూ...

బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లోనూ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ప్రధానంగా బాపట్ల, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ప్రకాశం, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఇప్పటికే తమిళనాడు అంతటా వర్షాలు కురుస్తున్నాయి.

## ఐపిసి పార్టీ అంబర్పేట్ నియోజకవర్గం అభ్యర్థిగా వాసుదేవరావు

**యదార్థవాది, హైదరాబాద్, 6 నవంబరు :** ఇండియన్ ప్రజా కాంగ్రెస్(ఐపిసి) తరపున అంబర్పేట్ నియోజకవర్గం నుండి తాను పోటీ చేయుచున్నట్లు ఆపార్టీ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి వాసుదేవరావు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియా సమావేశం లో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభి వృద్ధి, ప్రజల కోసం, ప్రజల వద్దకు ,ఇండియన్ ప్రజా కాంగ్రెస్, మాతృ ప్రేమతో పరిపాలన దిశగా పయనిస్తుందని తెలిపారు. బడుగు, బలహీనవర్గాలసమస్యల పరిష్కారానికి ఐపిసి పార్టీ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.సంపూర్ణ మధ్యపాన నిషేధం ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఐపిసి పంచ సూత్రాలైన మాతృ ప్రేమతో పరిపాలన ప్రతిమనిషికి విద్య వైద్యం ఉచితం భారతదేశ మొత్తం సంపూర్ణ మద్యపాన నిషేధం మతసామరస్యాన్ని పాటిస్తూ గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించడం మానవసేవే మాధవసేవ స్థానిక సమస్యల పరిష్కారమేలక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో జీవించలన్నదే ఐపిసి లక్ష్యం అన్నారు. నేడు తెలంగాణా రాష్ట్రము లో మద్యపానం వల్ల ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నట్లుముఖ్యంగా యువత చెడు మార్గాన వెళుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు వీటికి పరిష్కారం సంపూర్ణ మద్యపాన నిషేధం మే అని తెలిపారు.

## తిరుమలలో ప్రముఖులు

**యదార్థవాది, తిరుమల, 6 నవంబరు :** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించు కున్నారు సీనియర్ నటి వాణిశ్రీ, తిరుపతి డిప్యూటీ మేయర్ అభినయ రెడ్డి, మాజీ టీటీడీ జేఈఓ శ్రీనివాసరాజు స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి తిరుమలకు వెళ్లి ఇవాళ శ్రీవారికి జరిగే నైవేద్య విరామ సమయంలో ఆలయంలోకి వెళ్లి ముక్కులు చెల్లించుకున్నారు. ఐఏఎస్ ఆఫీసర్ శ్రీనివాసరాజు ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం క్యాడర్లో విధులు నిర్వహిస్తున్నారు. గతంలో టీటీడీ జేఈఓగా పని చేసిన నేపథ్యంలో అధికారులు దర్శన ఏర్పాటు చేయడం జరిగింది.

## కేసీఆర్ హెలికాప్టర్‌లో సాంకేతిక లోపం

**యదార్థవాది, హైదరాబాద్, 6 నవంబరు :** సోమవారం నాడు ఎన్నికల ప్రచారానికి బయలుదేరిన సీఎం కేసీఆర్ కొసం వచ్చిన హెలికాప్టర్ లో సాంకేతిక లోపం ఏర్పడింది. కేసీఆర్ దేవరకద్ర పర్యటనకు బయల్దేరేముందు ఘటన జరిగింది. సాంకేతిక సమస్యను గుర్తించిని పైలట్ అప్రమత్తమై చాపర్ ను తిరిగి ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రాకి మళ్లించాడు. సీఎం పర్యటన కోసం మరో హెలికాప్టర్ ను ఏవియేషన్ అధికారులు ఏర్పాటు చేసారు.

## బస్ స్టేషన్లో ప్రమాదానికి ప్రభుత్వానిదే బాధ్యత

### టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**యదార్థవాది, అమరావతి, 6 నవంబరు :** విజయవాడ బస్ స్టేషన్లో జరిగిన ప్రమాదానికి ప్రభుత్వానిదే బాధ్యత అని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు మెరుగైన పరిహారం ఇవ్వాలన్నారు. విజయవాడ పండిట్ నెహ్రూ బస్ స్టేషన్లో జరిగిన ప్రమాదంలో ముగ్గురు మృతిచెందడం బాధాకరమన్నారు. ప్లాట్ ఫాం పైకి బస్సు దూసుకురావడం వల్ల ఈ ప్రమాదం సంభవించినట్లు ప్రాథమిక సమాచారాన్ని బట్టి తెలుస్తోందన్నారు. దీనికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉందని తెలిపారు.

కాలంచెల్లిన బస్సుల కారణంగానే రాష్ట్రంలో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క కొత్త బస్సు కూడా కొనుగోలు చేయలేదన్నారు. నాలుగున్నరేళ్లుగా ఆర్టీసీ గ్యారేజిల్లో నట్లు, బోల్టుల కొనుగోలుకు కూడా ప్రభుత్వం నిధులివ్వడంలేదని అన్నారు. రిక్రూట్మెంట్ కూడా లేకపోవడంతో ఆర్టీసీ సిబ్బంది తీవ్ర వత్తిడికి గురవుతున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ప్రమాద మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు మెరుగైన పరిహారం అందించాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నానని లోకేష్ పేర్కొన్నారు.

# దివాలీకి ముందే సమంత తారా జువ్వలా!



నీలం రంగు షోల్డర్ లెస్ డిజైన్ లో మతాబులా ఆకట్టుకుంటుంది. సొగసరి ముస్తాబైన విధానం చూపరుల్ని కను తిప్పనివ్వలేదు. అప్పుడే వీధుల్లంట పటాస్ ల మోత మొదలైపోయింది. పిల్లలంతా పోటీ పడీ మరి మోతెక్కిస్తున్నారు. ఎవరి టపాస్ ఎంత గొప్పగా పేలిందో? చర్చించుకుంటున్నారు. తాజాగా సమంత కూడా తగ్గేదేలే అంటోంది. వారు సౌండ్ పొల్యూషన్ క్రియేట్ చేస్తే ..నేను సౌండ్ లెస్ పొల్యూషన్ అంటూ ఓ హాట్ పటాస్ తో ముందు కొచ్చేసింది. దివాలీ వారం రోజులు ముందుగానే సొగసరి ఇలా హాట్ పటాస్ లా పేలింది. నీలం రంగు షోల్డర్ లెస్ డిజైన్ లో మతాబులా ఆకట్టుకుంటుంది. సొగసరి ముస్తాబైన విధానం చూపరుల్ని కను తిప్పనివ్వలేదు. అమ్మడి మ్యాకప్..హెయిర్ స్టైల్..ఎంపిక చేసుకున్న యాక్సరసీస్ ప్రతీది సామ్ ని మరింత అందంగా తీర్చిదిద్దాయి. ప్రస్తుతం సొగసరి వెకేషన్ లో భాగంగా అమెరికాలో ఉన్న సంగతి తెలిసిందే. అక్కడి నుంచే ఈ డిజైన్ ని షేర్ చేసింది. దివాలీ సందర్భంగా ఈ ట్రీట్ అంటూ ఓ పోస్ట్ చేసింది.

పండుగ ఇంకా వారం రోజులు ముందుగానే ఇలా హాట్ ట్రీట్ షురూ చేసింది. ఇక దివాలీ రోజున సంప్రదాయ దుస్తుల్లో కనిపిస్తుందా? లేక సొగసైన దుస్తులతోనే కవ్విస్తుందా? అన్నది ఇప్పుడు హాట్ డిస్కషన్. సామ్ ఎంతో స్వేచ్ఛాయుత జీవితాన్ని గడుపుతుంది. తనకి నచ్చినట్లు ఉంటుంది. విమర్శ లొచ్చినా పట్టించు కొదు. సెలబ్రిటీ వరల్డ్ లో ఇలాంటివన్ని చాలా సహజంగా భావించే నటి. అలా ఉంది కాబట్టి జీవితాన్ని అన్ని కోణాల్లో చూడగల్గుతుంది. తన స్వీయా అనుభవాలు చెప్పుకొస్తుంది.

ఇక సామ్ అమెరికా నుంచి తిరిగి రాగానే యధావిధిగా మళ్లీ సినిమాలతో బిజీ అవుతుంది. ఆ రకమైన ప్రణాళిక అమ్మడి వద్ద సిద్దంగా ఉంది. ఇప్పటికే బాలీవుడ్ లో కొన్ని ప్రాజెక్ట్ లు సెట్ చేసి పెట్టుకుంది. చైతో విడాకుల తర్వాత బాలీవుడ్ పై దృష్టి పెట్టిన సంగతి తెలిసిందే. అలాగని టాలీవుడ్ కి దూరం కాలేదు. ఫేమస్ అయిన ఇండస్ట్రీని అశ్రద్ద చేయకుండానే బాలీవుడ్ ప్రణాళిక వేసుకుని ముందుకెళ్తోంది.

# చీర కట్టు క్లీ వేజ్ షో చంపేస్తోంది



సోషల్ మీడియాలో రెగ్యులర్ గా తన పాపతో ఉన్న ఫోటోలతో పాటు ఇలాంటి హాట్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా కుర్రకారును కవ్విస్తూనే ఉంది. ఇష్టం సినిమా తో దాదాపు ఇరవై ఏళ్ల క్రితం తెలుగు సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ముద్దుగుమ్మ శ్రియ శరన్. ఈ అమ్మడు ఇండస్ట్రీలో అడుగు పెట్టి ఇన్నాళ్లు అయినా కూడా అందం ఏమాత్రం తగ్గలేదు. అలాగే ఇప్పటికి కూడా అడపా దడపా సినిమాల్లో అవకాశాలు దక్కించుకుంటూనే ఉంది. రెండు దశాబ్దాల సినీ కెరీర్ లో శ్రియ ఎన్నో విజయాలు సొంతం చేసుకుంది. పెళ్లి అయ్యి పాపకి జన్మనిచ్చిన తర్వాత కూడా శ్రియ అందం ఏమాత్రం తగ్గలేదు. పైగా ఈ మధ్య కాలంలో ఆమె అందం మరింతగా పెరిగింది అంటూ కొందరు మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో రెగ్యులర్ గా తన పాపతో ఉన్న ఫోటోలతో పాటు ఇలాంటి హాట్ ఫోటోలను షేర్ చేయడం ద్వారా కుర్రకారును కవ్విస్తూనే ఉంది.

ఈ అమ్మడి యొక్క అందాల ఆరబోత పీక్స్ కి చేరింది అంటూ చెప్పడానికి ఇదే నిదర్శణం. ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తున్న ఈ అమ్మడి యొక్క క్లీ వేజ్ షో గతంలో ఎన్నో సార్లు నెటిజన్స్ చూసే ఉంటారు. అయితే ఈసారి అంతకు మించి అన్నట్లుగా చీర కట్టు లో పైట కొంగు పూర్తిగా పక్కకు ఉంచి క్లీ వేజ్ షో చేసింది. ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తున్న శ్రియ శరణ్ కి సీనియర్ స్టార్ హీరోల నుంచి వరుస ఆఫర్లు రావాల్సిన అవసరం ఉందంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ రేంజ్ లో అందంగా అందాలను ఆరబోయడం ఈ తరం కొత్త హీరోయిన్స్ కి సాధ్యం కాదు అంటూ శ్రియ అభిమానులు మాట్లాడుకుంటున్నారు.

# 50 ఏళ్ల వయసులో 'టాప్' లేపేసింది



1998 లో దిల్ సే సినిమాలో ప్రత్యేక పాటలో అలరించిన ముద్దుగుమ్మ మలైకా అరోరా అయిదు పదుల వయసులో కూడా తన అందాలతో అలరిస్తూనే ఉంది. 1998 లో దిల్ సే సినిమాలో ప్రత్యేక పాటలో అలరించిన ముద్దుగుమ్మ మలైకా అరోరా అయిదు పదుల వయసులో కూడా తన అందాలతో అలరిస్తూనే ఉంది. ఆకట్టుకునే అందాల ఆరబోత ఫోటో లు మరియు వీడియోలతో రెగ్యులర్ గా ఆమె వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. వ్యక్తిగత జీవితం తో పాటు ఇలాంటి హాట్ ఫోటోల వల్ల అయిదు పదుల వయసులో కూడా పాన్ ఇండియా సెలబ్రిటీగా మలైకా నిలిచింది. తాజాగా అమిత్ అగర్వాల్ డిజైన్ చేసిన ఔట్ ఫిట్ లో మలైకా ఫోటోలకు ఫోజ్ లు ఇచ్చి అందరికి షాక్ ఇచ్చింది. బాబోయ్ అయిదు పదుల వయసు లో మరీ ఇంత అందంగా, హాట్ గా ఫోటో షూట్స్ ఎలా ఇస్తుంది అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు. అయిదు పదుల వయసులో ఇంత అందంగా, బోల్డ్ గా అందాల ఆరబోత కేవలం మలైకా కి మాత్రమే చెల్లిందని అంటున్నారు. టాప్ లెస్ ఔట్ ఫిట్ తో కుర్రకారుకి మత్తెక్కిస్తోంది. తన వయసులో సగం వయసు కూడా ఉండని కుర్రాళ్ళ గుండెల్లో గుబులు పుట్టిస్తూ మలైకా అరోరా కవ్విస్తోంది. తాజా ఔట్ ఫిట్ ను ధరించేందుకు యంగ్ హీరోయిన్స్ కూడా కాస్త భయపడుతారు, విమర్శలొస్తాయేమో అని వెనుకంజ వేస్తారు. కానీ మలైకా మాత్రం బెరుకు లేకుండా టాప్ లేపేసింది. ఈ విభిన్నమైన ఔట్ ఫిట్ ఫోటోలతో సోషల్ మీడియాలో మలైకా అరోరా టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీ అన్నట్లుగా నిలిచింది. కొంత మంది మాత్రం వయసుకు తగ్గట్టు వ్యవహరిస్తే బాగుంటుంది కదా అంటూ పెదవి విరుస్తున్నారు. వారి విషయం పక్కన పెడితే అందాన్ని ఆస్వాదించే వారు మలైకా అరోరా హాట్ ఫోటోలను తెగ ఎంజాయ్ చేస్తున్నారు.

# లావణ్య పెళ్లి రిసెప్షన్ చీర స్టోరీ తెలుసా..!



రిసెప్షన్ చీర ఖరీదు 2.75 లక్షలుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. కొద్ది మంది మాత్రం అంతకు డబుల్ ఉంటుంది. వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠిల వివాహం అత్యంత వైభవంగా ఇటలీ లో జరిగిన విషయం తెల్సిందే. పెళ్లి వేడుక లో మెగా ఫ్యామిలీ మెంబర్స్ తో పాటు అత్యంత సన్నిహితులు మాత్రమే పాల్గొన్నారు. నిన్న ఆదివారం జరిగిన వివాహ రిసెప్షన్ లో ఇండస్ట్రీకి చెందిన ఎంతో మంది ప్రముఖులు హాజరు అయ్యారు. రిసెప్షన్ లో వరుణ్ మరియు లావణ్య త్రిపాఠి ధరించిన కాస్ట్యూమ్స్ గురించి ఆసక్తికర చర్చ జరుగుతోంది. ముఖ్యంగా లావణ్య త్రిపాఠి కట్టుకున్న బంగారు వర్ణం చీర ను ప్రముఖ డిజైనర్ మనీష్ మల్హోత్రా డిజైన్ చేయడం జరిగిందట. బాలీవుడ్ తో పాటు ఎంతో మంది సౌత్ ఇండియన్ సెలబ్రిటీలకు కూడా ఆయన ఖరీదైన చీరలు ఇతర డ్రెస్ లను డిజైన్ చేయడం జరిగింది. లావణ్య త్రిపాఠి ఫిజిక్ మరియు ఆమె స్కిన్ టోన్ కి సెట్ అయ్యే విధంగా ఈ చీర ను డిజైన్ చేయడం జరిగిందట. ఇదే తరహా మోడల్ చీరను గతంలో షారుఖ్ ఖాన్ కూతురు సుహానా ఖాన్ ధరించి ఉన్న ఫోటోలు మరోసారి ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

మొత్తానికి లావణ్య హుందాగా కనిపించడంతో పాటు అందంగా కనిపించేందుకు గాను ఈ చీర బాగా ఉపయోగపడింది. పెళ్లి లో లావణ్య కట్టుకున్న ఎర్ర చీర ఖరీదు రూ. 10 లక్షలుగా సమాచారం అందుతోంది. రిసెప్షన్ చీర ఖరీదు 2.75 లక్షలుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. కొద్ది మంది మాత్రం అంతకు డబుల్ ఉంటుంది. మనీష్ మల్హోత్ర డిజైన్ చేసిన ఆ చీర లో లావణ్య మెరిసి పోతుంది అని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. వరుణ్ పక్కన చాలా అందంగా కనిపిస్తుంది అని కూడా మెగా ఫ్యాన్స్ కితాబిస్తున్నారు.

యదార్థవాది NEWS తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
విలేకరులు కావలెను
తెలంగాణ - ఆంధ్రప్రదేశ్
తెలుగు రాష్ట్రాల్లో జిల్లాల వారిగా
స్టాఫ్ రిపోర్టర్లు, జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు,
జిల్లా క్రైమ్ రిపోర్టర్లు,
నియోజకవర్గం ఆర్సీ ఇంచార్జిలు
మరియు మండల రిపోర్టర్లు కావలెను.
సీనియర్ రిపోర్టర్లకు
ప్రాధాన్యత ఇవ్వబడును
8500765666

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yadaardhavadhieditor@gmail.com
TEL TEL / 2023/ 85376 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.